

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,14 సెప్టెంబర్ 2025
8 పేజీలు

## "కలెక్టరేట్‌లో అధికారులతో

# కలెక్టర్ కీర్తి తొలి సమావేశం"

- తూర్పుగోదావరి కొత్త కలెక్టర్ కీర్తి చేకూరి
- అధికారులతో తొలి సమావేశం
- ప్రజా సమస్యల పరిష్కారంలో స్పష్టమైన వైఖరి, మూల కారణాలపై దృష్టి అవసరం
- ముందస్తు ప్రణాళికలు, సమస్యల నివారణ దిశగా వ్యూహాలు
- శీఘ్ర పరిష్కారమే లక్ష్యం
- ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలులో నిబద్ధత,పారదర్శకత తప్పనిసరి
- ప్రజలకు నమ్మకంతో కూడిన పరిపాలన మన ముందు ఉన్న ప్రధాన లక్ష్యం
- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో అడుగులు వేయాలి
- టీం తూర్పు గోదావరి జిల్లాగా కలిసి కట్టుగా జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : తూర్పుగోదావరిజిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి కీర్తి చేకూరి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పరిపాలనలో తీసుకోబోయే దిశ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టర్లకాన్ఫరెన్స్‌లో చర్చించాల్సిన పలు అంశాలపై స్పష్టమైన సమీక్ష నిర్వహించండం జరిగింది.

**-స్పష్టమైన వైఖరి - సమస్యల పరిష్కార దిశగా అడుగులు**

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అర్థం చేసుకోవడంలో అధికారుల నుండి స్పష్టమైన వైఖరి అవసరమని సూచించారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, దరఖాస్తులు, కేసులను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు.

సమస్యలను సగటు దృష్టితో కాకుండా, మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం కృషిచేయాలని ఆమెనొక్కి చెప్పారు. ఐవిఆర్ఎస్ ద్వారా అభిప్రాయసేకరణకి చెందిన అంశాల గురించి సంబంధిత అధికారులు పౌరసేవలు అందించే క్రమంలో మెరుగైన పనితీరు చూపాలని పేర్కొన్నారు

**-ముందస్తు ఆలోచన - శీఘ్ర పరిష్కారమే లక్ష్యం**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,క్షేత్రస్థాయిలో సమస్యలు మూడో వ్యక్తి ద్వారా తన వద్దకు రాకుండా ముందుగా

- తరువాయి 2లో..

## ప్రైవేట్ సెక్టార్లలో యువతకు ఉపాధి అవకాశాలు

- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్

- తరువాయి 2లో..

## జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

- భక్తవత్సలుడుకి భక్తుల నీరాజనాలు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవఅనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర

- తరువాయి 2లో..

## గొల్లలగుంట మత్స్య సహకార సంఘం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వ కలయిక

- మత్స్యకార సంఘం అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరిక



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : జగ్గంపేట మండలం గొల్లలకుంట మత్స్య సహకార సంఘం నెంబర్ 3-90 నూతన పాలకవర్గ సంఘ సభ్యులు తిరుమలరాజు మురళిరాజు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ శనివారం స్థానికరావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్‌లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిఘనంగా సత్కరించారు. మత్స్యకార సంఘం అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి

- తరువాయి 2లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలి



జనసేన కాకినాడ జిల్లా ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

- కాకినాడ జిల్లా జనసేన ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి మనోహర్
- డిసిసిబి బ్యాంక్ ఆవరణలో మంత్రి మనోహర్‌కు ఘన స్వాగతం
- పూలమాలలో సాలువాతో మంత్రి మనోహర్‌కు ఘన సత్కారం
- డిసిసిబి బ్యాంక్ ఛైర్మన్ తుమ్మల నేతృత్వంలో జనసేన ముఖ్యనేతల సమావేశం

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లోను సత్తాచాటి కూటమి ప్రభుత్వ పటిష్టత నిలబెట్టాలని సివిల్ సప్లైశాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం డిసిసిబి బ్యాంక్ సమావేశ మందిరంలో కాకినాడ జిల్లా జనసేన ముఖ్యనాయకులతో జిల్లాస్థాయి సమావేశాన్ని డిసిసి బ్యాంక్ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు నేతృత్వంలో నిర్వహించారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా తొలిసారి డిసిసిబి బ్యాంకుకు విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఛైర్మన్ తుమ్మల బాబు, జిల్లాలోని ముఖ్య నాయకులు మహిళలు ఘనస్వాగతం పలికారు.



జనసేన కాకినాడ జిల్లా ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు

పూలమాలలు,సాలువాలతో సత్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రిమనోహర్ మాట్లాడుతూ జనసేనపార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని, గ్రూపు రాజకీయాలు లేకుండా ఒకటే ఎజెండాగా ముందుకు సాగుతూ,అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జనసేన పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, గొప్ప గొప్ప పదవులు వరిస్తాయని, అందరికీ అన్ని అందుతాయి అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ తనసేవలకు

- తరువాయి 2లో..

# "కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ కీర్తి తొలి సమావేశం"

మొదటిపేజీ తరువాయి

మీరే గుర్తించి వాటికి తగిన పరిష్కార సూచనలతో రావాలన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే సమస్యల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం, వరదలు, తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అంచనాలను తీర్చడం, వారికి కావాల్సిన సౌకర్యాలను సమయానికి అందించడం పరిపాలన లక్ష్యంగా కావాలని ఆమె స్పష్టంచేశారు.

**-ప్రభుత్వ ప్రాధాన్యతా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిబద్ధత**

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, పేదల సంక్షేమ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలని పేర్కొన్నారు. ఈ పథకాల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, నిబద్ధతతో, సమయ పాలనతో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించి ప్రజల్లో పరిపాలనా పరంగా నమ్మకం పెంచాలని ఆమె స్పష్టం చేశారు.

**-విధి నిర్వహణలో క్రమశిక్షణ - ప్రజా నమ్మకమే పరమావధి**

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అన్ని స్థాయిల్లో పరిపాలనలో బాధ్యతాయుత ధోరణి కనబరచాలని ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు నిజ సమయంలో చేరేలా అధికారులు పర్యవేక్షించాలి. "ప్రజలు ప్రభుత్వంపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత" అని కలెక్టర్ స్పష్టంచేశారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి కలెక్టరేట్‌కు రావడం జరుగుతోందని, వాస్తవంగా డివిజన్ మండల పరిధిలో వాటికి సంబంధించిన పరిష్కారం లభిస్తున్న, అధికారులు సరైన విధంగా చర్యలు తీసుకోవడం లో లోపం, ప్రజల సమస్య పూర్తి వివరాలు తెలుసుకోవడం లో చొరవ చూపక పోవడం ప్రధాన కారణం అన్నారు. మనందరం కలిసి కట్టుగా తూర్పు గోదావరి టీం లా పని చేసి జిల్లాను అగ్ర గామిగా నిలపడం లో సమన్వయం పరస్పర సహకారం తో కలిసి పని చేద్దాం అని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. సెప్టెంబర్ 15,16 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంలో జిల్లా కు చెందిన ముఖ్యమైన సమస్యలు, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రావలసిన అనుమతులు, నిధులు మంజూరు తదితర అంశాలపై శాఖల వారిగా చర్చించడం జరిగింది. ఈమేరకు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్లు సమస్య కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్‌కు రైతులు వినతిపత్రం అందజేశారు. శనివారం ఎంపీ కార్యాల యంలో వినతిపత్రం అందజేసి ఎం.పీకి సమస్యలు విన్నవించారు. సర్వీస్ రోడ్లు నిర్మాణం జరగకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయ కులు వామిశెట్టి హరిబాబు, దేవరపల్లి సత్యనారాయణ, వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి మాట్లాడారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే మన జిల్లాలో చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డి గూడెం, కొయ్యలగూడెం మండలాల గుండా నిర్మాణం జరుగుతున్నదని,ఈ మండలాల్లో దాదాపు 31 గ్రామాలు మీదుగా హైవే వెళుతున్నదన్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని, అయితే రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డుగా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ ఇచ్చారని చెప్పారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు.. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతుల తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

- సానుకూలంగా స్పందించిన ఎంపీ -సానుకూలంగా స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్ల సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# ఈ నెలలోనే నరసాపురానికి తొలి వందే భారత్

- పెండింగ్ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయడమే నా ధ్యేయం
- దిగమర్రు - ఆకివీడు వయా భీమవరం బైపాస్ రూ.3200 కోట్లతో డిపిఆర్ సిద్ధం



**భీమవరం,మేజర్ న్యూస్ :** నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు ఈ నెలలోనే అందుబాటులోకి రానున్నాయని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు వర్మ ప్రకటించారు. భీమవరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయడం, కొత్త రైళ్లను తీసుకురావడానికి తాను అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఈ ప్రాజెక్టుల కోసం నిధులు మంజూరు చేయించ దంలో కీలక ప్రగతి సాధించానని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఉన్న మూడు వందే భారత్ రైళ్లకు అదనంగా, నర్సాపురం-చెన్నై వందే భారత్ రైలు త్వరలో ప్రారంభం కానుందని శ్రీనివాస వర్మ తెలిపారు. గత పది నెలలుగా నిరంతర సమీక్షల తర్వాత రైల్వే శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును నర్సాపురం వరకు పొడిగించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ రైలు విజయవాడ, భీమవరం, గుడివాడ, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో మాత్రమే ఆగి, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినందున, త్వరలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైలు ప్రారంభ తేదీని ప్రకటిస్తారని తెలిపారు. ఈ రైలు సాధించటం పశ్చిమ గోదావరి ప్రజలకు గర్వకారణమని, దేశంలోనే అత్యంత వేగవం తమైన రైలులో ప్రయాణించే అవకాశం జిల్లా వాసులు లభించిందని అన్నారు. విశాఖపట్నం- హైదరాబాద్ వందే భారత్ కు తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో హాల్ట్ కల్పించేందుకు తాను చేసిన విజ్ఞప్తికి అధికారులు అంగీకారం తెలిపారని అన్నారు.

- **రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ** -అమృత్ భారత్ పథకం కింద నరసాపురం పార్లమెంట్ పరిధిలోని నరసాపురం,భీమవరం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు వందల కోట్ల రూపాయలతో జరుగుతున్నాయని శ్రీనివాస వర్మ తెలిపారు. ఇటీవల తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ ఆధునికరణకు అదనంగా రూ. 18 కోట్లు, గూడ్స్ గోడౌన్ రోడ్డు మార్గానికి రూ. 8 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని శ్రీనివాస వర్మ చెప్పారు.గత 15 సంవత్సరాలుగా కోర్టు కేసులు, రైతులు సహకరించకపోవడం వల్ల పెండింగ్లో ఉన్న దిగమర్రు- ఆకివీడు జాతీయ రహదారి 165 రెండో ప్యాకేజీ పనులు ప్రారంభించేలా కేంద్రమంత్రి అయిన వెంటనే చర్యలు తీసుకున్నానని, గతంలో 800 కోట్లతో రెండు లైన్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు ఎలైన్మెంట్ మార్చి జాతీయ రహదారుల అధికారులతో సర్వే చేయించి కొత్త ఎలైన్మెంట్ తో 2400 కోట్ల రూపాయలు అంచనా తో నాలుగు లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రి అనుమతి సాధించామని అయితే ఎస్ ఎస్ ఆర్ రేట్లు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం వల్ల అంచనాలు 3200 కోట్ల రూపాయలు అయిందన్నారు. అయినప్పటికీ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 3200 కోట్ల రూపాయలతో ఎన్.హెచ్ 165 నిర్మాణానికి అంగీకారం తెలిపారని వివరించారు.

## ప్రైవేట్ సెక్టార్లలో యువతకు ఉపాధి అవకాశాలు

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం అంబుజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సారధ్యంలో వివిధరకాలైన శిక్షణపొందిన యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. అంబుజా ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు,ఏసిరిపేర్లు,కంప్యూటర్ శిక్షణఅదేవిధంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సారధ్యంలో శిక్షణ పొందిన వారికి సొంతంగా ఏసి రిపేర్లు, కుట్టు మిషన్లు,కంప్యూటర్లలో శిక్షణ పొందిన వారికి సొంతంగా ఏర్పాటు చేసుకునే వారికి లోన్లు ఏర్పాటు చేయుటకు వెలుగు అధికారులను సంప్రదించవచ్చని ఆయన అన్నారు.అంబుజా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారిలో70 శాతం యువతీ యువకులు ప్లేస్మెంట్‌కి ఎంపికైనయువతీ యువకులకు ప్రాజెక్ట్ అధికారి అభినందనలు తెలియజేయడం జరిగింది.అదే విధంగా అంబుజా ఫౌండేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, తులసి రామ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రతినిధులు టి.మురళీకృష్ణ, జ్యోతి, శిక్షణ పొందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

## - భక్తవత్సలుడుకి భక్తుల నీరాజనాలు

మొదటిపేజీ తరువాయి

పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు.రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు ఏర్పాట్లను పూర్తిచేసి పర్యవేక్షించారు.ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం ఏలూరు రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సీఐ విద్యాసాగర్,ఎస్సై ఎస్.రాము తన సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం స్వామివారి ఆదాయం రూ. 81 లక్షలు సమకూరింది.

## గొల్లలగుంట మత్స్య సహకార సంఘం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వ కలయిక

మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీలో చేరారు. తలారి చిన్న అప్పారావు,తలారి సత్తిబాబు,ఇజ్జిన ప్రేమా నందం, రేగుళ్ల వీర వెంకటరమణ, చింతపల్లి సూరిబాబు, తలారి పెద్ద అప్పారావు, ఈ సంజీవి, బత్తిన మధు, మారెళ్ళ నాగేశ్వరరావు, చింతపల్లి సూరిబాబు, తదితరులు టిడిపిలో చేరారు. అనంతరం గొల్లలగుంట గ్రామ దొర చెరువు కింద రైతులు జ్యోతుల పాపారావు నీటి పథకంలో ఈ గ్రామాన్ని చేర్చినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, గొల్లల గుంట టిడిపినాయకులు,రాయుడు వీరబాబు కలిదిండిరాజశేఖర్, కులుకులూరి కృష్ణంరాజు, చిత్రపు బాబు, టేకుమూడి సూర్యచంద్ర, ద్వారా చెరువు చైర్మన్ ఎం శివకుమార్, వై.చిరంజీవి, ఎన్ వెంకటేషులు, ఎన్ వెంకీ, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలి

మొదటిపేజీ తరువాయి

గుర్తింపుగా తనకు ఇచ్చినపదవులు ప్రజా సేవకు అంకితం భావంతో కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారికి ఏ సహాయ సహకారాలు అవసరమైన వెంటనే అందిస్తానన్నారు. భవిష్యత్తులో ప్రతి కష్టపడిన కార్యకర్తకు మంచి పదవులు అందుతాయి అన్నారు. ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, నీటిపారుదల సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ, జనసేన మండపేట ఇన్చార్జి వందర శ్రీనివాసరావు, జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మీ, డైరెక్టర్ కట్టం విశాలాక్షి, జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ముఖ్య జనసేన నాయకులు, వీర మహిళలు, యువత పాల్గొన్నారు.

# చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో ఆవేర్‌నెస్ ప్రోగ్రాం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ వారి అధ్యర్యంలో, కాకినాడ జిల్లాలోని టెంపుల్స్, చర్చ్, మసీదులలో అవేర్నెస్ ప్రోగ్రాంని జిల్లా క్రాప్ కోఆర్డినేటర్ బి.కుమారి గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ నెల 12, 13, 14 తేదీలలో గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు అండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమాన్ని పురోహితులు, చర్చ్ పాస్టర్లుతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నది. ఈ రోజు ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లాలోని టు టౌన్ ఆపోజిట్ రామాలయంలోని కే.బీ.వి. ఆచార్య, భానుగుడి సెంటర్లోని శ్రీ భాను లింగేశ్వర స్వామివారి దేవస్థానంలోని ప్రధాన అర్చకులు ఎస్.ఎస్. ప్రసాద్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించబోమని తెలిపారు. అదేవిధంగా జీవితంలోని ప్రతి దశకు దాని ఉద్దేశం ఉంటుందని భగవద్గీత మనకు బోధిస్తుంది. బాల్యం అనేది వివాహాలకు కాదు సద్గుణాలను నేర్చుకోవడానికి మరియు పెంపొందించవడానికి సమయం. బాల్య వివాహం ధర్మం నిర్దేశించిన పవిత్ర జీవిత ప్రయాణాన్ని భంగపరుస్తుంది మరియు సమాజానికి హాని కలిగిస్తుంది మన పిల్లలు తమ విద్యను పూర్తిచేసి గౌరవంగా మరియు స్వేచ్ఛతో యుక్త వయసులోకి అడుగు పెట్టేలా చూసుకోవడం ద్వారా ధర్మాన్ని నిలబెట్టుకుందాం అని వారు హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం వచ్చిన భక్తులందరికీ తెలియజేశారు.

అదేవిధంగా చర్చ్ ఫాదర్ పిల్లలు ఒక దీవెన అని మరియు ప్రేమ మరియు రక్షణతో పెంచబడాలని బైబిల్ మనకు బోధిస్తుందని యేసు ఇలా అన్నాడు చిన్నపిల్లలను నా దగ్గరకు రానివ్వండి వారిని అడ్డుకోకండి ఎందుకంటే పరలోక రాజ్యం ఇలాంటి వారిదే (మత్తయి19:14) బాల్యవివాహం పిల్లల అమాయకత్వాన్ని విద్యను మరియు ఆరోగ్యాన్ని దోచుకుంటుంది క్రీస్తు ప్రేమ మరియు కరుణ అనుచరులుగా మనం అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడడానికి పిలవబడ్డాము పిల్లలను రక్షించడానికి చర్చిగా మనం ఐక్యంగా ఉందాం తద్వారా వారు విశ్వాసంలో మరియు జీవితంలో వర్ధిల్లుతారు అని బైబిల్ ప్రకారం చెప్పడం జరిగినది. తదుపరి క్రాఫ్ కోఆర్డినేటర్ బి. కుమారి మాట్లాడుతూఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారం 1098కి కాల్ చేయమని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.బి.వి.ఆచార్య, పూజారి ఎస్.ఎస్. హరిప్రసాద్, జిల్లా చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) కోఆర్డినేటర్ బి.కుమారి, మాతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట శ్రీలక్ష్మీ గణపతిఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్న సంతర్పణ

- ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదానంలో పాల్గొన్న సర్పంచ్ బెజవాడ
- మా యూనియన్‌కి బెజవాడ సేవలు మరువ లేము

 : గౌరవ అధ్యక్షుడు ఎలిగంటి రాజా

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తిమ్మాపురం అచ్చంపేట జంక్షన్ వద్ద శ్రీ లక్ష్మీ గణపతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 23వ గణపతి నవరాత్రుల పురస్కరించుకుని శనివారం మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిమ్మాపురం గ్రామ సర్పంచ్ జేఎన్టీయూకే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బెజవాడ సత్యనారాయణ పాల్గొని అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎలిగంటి రాజా, ప్రెసిడెంట్ నందిపాటి శ్రీను (అయ్యప్ప)లు మాట్లాడుతూ కీర్తిశేషులు స్వర్గీయ ఎలిగంటి శ్రీనివాసరావు జ్ఞాపకార్థంగా ఈ యూనియన్ ఏర్పాటు చేయడం గత 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు నిర్వహించడం గణపతిని నిమజ్జనం చేసిన అనంతరం 10,000 మందికి అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. మా యూనియన్‌కి మా గ్రామ సర్పంచ్ బెజవాడ సహకారం మరువలేము అన్నారు. మాకు ఏ కష్టం వచ్చిన ముందుకు వచ్చి నిలబడతారని తెలిపారు. ఈ అన్న సంతర్పణలో శ్రీ లక్ష్మి గణపతి ఆటో యూనియన్ సభ్యులు ఎలిగంటి నాగబాబు, ఎలిగంటి సుబ్రహ్మణ్యం, గొల్లకోట వెంకటేశ్వరరావు, పెంకే రామకృష్ణ, బిందాన రమేష్, కొంగు తాతబ్బాయి, కాదా శ్రీను, కర్రి సత్య నారాయణ, కాకరపల్లి బుజ్జి, ఇసుక పల్లి శ్రీను, గణేష్, బొల్లం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవం

- జమ్మలమడక నాగమణికి ద ఇన్స్పిరేషన్ అవార్డును

 అందజేసిన స్వరూప్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు వచ్చి అందరి మన్నలను పొందుతూ ఐదు సంవత్సరాలు కాలంలో అనేక సేవా కార్యక్రమం చేస్తున్న గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు స్వరూప్ పలివెల చేస్తున్న సేవలు అభినందనీయమని ముఖ్య అతిథి వైకాపా రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరియు గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ సంస్థ గౌరవ అధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. శనివారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన ఐదవ వార్షికోత్సవ విజయోత్సవ సభకు వచ్చిన వారందరికీ సంస్థను ఆదరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ సంస్థ మొదటి నుంచి ఎంతో ప్రోత్సాహించిన జమ్మలమడక నాగమణి, రామ శర్మ దంపతులు మాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారని వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. జమ్మలమడక నాగమణి గుస్సాలువతో ద ఇన్స్పిరేషన్ అవార్డును మెమొంటోను అందజేశారు. ముందుగా ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు బుక్స్, బ్యాగులు స్టేషనరీ మరియు తండ్రి లేని నిరుపేద ఇద్దరు పిల్లలకు సైకిల్ లను ముఖ్య అతిథి జమ్మలమడక నాగమణి చేతుల మీదగా అందించడం జరిగింది. అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రియాంక, సుధారాణి, వాసన్ కంటి వైద్య సిబ్బంది, శ్రీ ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది, హాసిని డెంటల్ క్లినిక్ సిబ్బంది మరియు మిషన్ అన్నపూర్ణ సహాయనిధి ప్రతినిధి దేవత రాజేష్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతపై అవగాహన సమావేశం





రంపచోడవరం, మేజర్ న్యూస్ : రహదారుల్లో వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ భద్రత పాటించాలని, అలాగే వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు వెంట ఉంచుకోవాలని రంపచోడవరం సిఐ ఎన్. సన్యాసినాయుడు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాలు మేరకు, రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం రంపచోడవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్స్, గూడ్స్ వెహికల్ డ్రైవర్స్, స్థానిక ప్రజలుతో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ (రోడ్డు భద్రత అవగాహన) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, అలాగే వెహికల్ ఇన్సూరెన్స్, ఇతర పత్రాలు కలిగి ఉండాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. కాగా సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపరాదని, మైనర్స్ కు మోటార్ సైకిల్స్ ఇవ్వరాదని తెలియజేసారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని తెలియజేసారు. ఎవరైనా నియమాలు ఉల్లంఘిస్తే వారిపై కఠినచర్యలు తీసుకొం టామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎస్ఐ వి.వెంకట రావు,అడిషనల్ ఎస్ఐ భూషణం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు పరిష్కారం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం, అడ్డతీగల మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించి క్రిమినల్ కేసులు పరిష్కరించారు. అడ్డతీగల, రంపచోడవరం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అడ్డతీగల కోర్టు పరిధిలో 14 క్రిమినల్ కేసులు, రంప చోడవరం కోర్టు పరిధిలో 77 క్రిమినల్ కేసులను పరిష్కరించారు. దీనిలో భాగంగా రూ. 3,28,640లు నగదు రాజీ మార్గం ద్వారా పరిష్కారించామని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, జెఎఫ్‌సి మేజిస్ట్రేట్ ఎం.మురళి గంగాధరరావు తెలియజేసారు. ఇందులో బెంచ్ మెంబర్స్‌గా డి.శ్రీధర్, టి.వీరబాబు, న్యాయవాదులు ఎం.వి.ఆర్.ప్రకాష్, ఏ.ఆర్.ఆర్. భగవాన్, చుక్కా సంతోష్ కుమార్, డి.లక్ష్మీనారాయణ, ఎం.రవితేజ పాల్గొన్నారు.

# టీడీపీ కొత్తపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కమిటీ నూతన అధ్యక్షులుగా రాచకొండ సతీష్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమించిన కమిటీల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ కొత్తపేట నియోజకవర్గం టి.ఎన్.ఎస్.ఎఫ్. కమిటీ నూతన అధ్యక్షులుగా రావులపాలెంకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు టీడీపీ సీనియర్ నేత రాచకొండ శ్రీనివాస్ తనయుడు యువనేత రాచకొండ సతీష్ నియమితులైయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయన నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేసి తండ్రికి తగ్గ తనయుడని సతీష్‌ని అభినందించారు. తనను గుర్తించి నియామకానికి కృషి చేసి ఈ బాధ్యతలు అప్పజెప్పిన కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావుకు, పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల భూములలో సిపిఎం అనుబంధం జెండాలు పాతడం అన్యాయం





– పోలవరం నిర్వాసిత రైతుల ఆవేదన

**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం రైతుల భూముల్లో సిపిఎం జెండాలు పాతడం అన్యాయమని వైస్ యంపిపి దొంతు మంగేశ్వరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, బీజేపీ నాయకులు పాయం వెంకయ్య అన్నారు.శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల నందిగామ, ముకుమూరు, గౌరీదేవిపేట తదితర పోలవరం నిర్వసిత భూములలో సిపిఎం అనుబంధం పార్టీ జెండాలను పాతడం జరిగింది. శనివారం నందిగామ గ్రామంలో కూటమి నాయకత్వంలో పోలవరం నిర్వాసిత రైతులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎటపాక వైస్ యంపిపి దొంతు మంగేశ్వరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, బీజేపీ నాయకులు పాయం వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ పోలవరం నిర్వసితుల భూముల్లో సిపిఎం జెండాలు పాతడం అన్యాయం అని, పోలవరం నిర్వాసిత రైతులుకు అన్యాయం చేస్తున్నారు.

ఎటపాక మండలం నందిగామ, గౌరీదేవిపేట, ముకుమూరు గ్రామాల్లోని పోలవరం నిర్వాసితుల భూములపై సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల జెండాలు పాతడం అన్యాయమని కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ముంపు, గోదావరి వరదల వల్ల ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పోలవరం ప్యాకేజి లక్షా పదిహేను వేలు తీసుకున్న నిర్వసిత భూముల్లో ప్రభుత్వం హ్యాండోవర్ చేసుకునేవరకు బ్యాక్ వాటర్ వచ్చేవరకు ఆ భూముల్లో రైతులే సాగు చేసుకోవచ్చని ప్రభుత్వం వారు చెప్పారు అని, ఇప్పుడు సిపిఎం పార్టీ, వారి అనుబంధ సంఘాలు పేద రైతుల భూముల్లో పార్టీ జెండాలు పాతి మండలంలో అలజడి సృష్టిస్తున్నారని, ఆ భూముల్లో సిపిఎం పార్టీ జెండాలు పాతితే వారు ఎలా బ్రతకాలి అని, ఇప్పటికే గోదావరి వరదల వల్ల పంటను వేసుకునే పరిస్థితి లేదు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మేము పోలవరం నిర్మాణం కోసం మా భూములు త్యాగం చేశామని, సర్వం కోల్పోయామని, మా పేద రైతుల భూములను సిపిఎం పార్టీ ఆక్రమించడం దుర్మార్గపు చర్య అని పోలవరం నిర్వశిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి పెనుబల్లి సాయి బాబు, టీడీపీ నాయకులు సంద్ర రఘు, పులుసు కొండలరావు, గోడపర్తి నాగేశ్వరావు, సంద్ర సుధాకర్, మోదుకు పేరమయ్య, ముత్తాంగి బుచ్చిరామయ్య, మూత్తంగి లక్ష్మయ్య మరియు నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# నోరు శుభ్రంగా ఉంటేనే... శరీరానికి ఆరోగ్యం

– పంటి చిగుళ్ల నుంచి రక్తం కారితే అశ్రద్ధ చేయొద్దు
– శ్రీ సత్య డెంటల్ క్లినిక్ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** నోటిని శుభ్రంగా ఉంచుకుంటే చాలా రోగాలు వంటికి దరిచేరవు అని ప్రముఖ సత్యా డెంటల్ క్లినిక్ దంత వైద్యులు, ఉత్తమ సమాజ సేవా అవార్డు గ్రహీత డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా నాగమల్లి తోట జంక్షన్ తన డెంటల్ క్లినిక్ లో మీడియాతో మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటే శరీరంలో కళ్ళు చాలా ప్రధానమైన భాగం అని అంటారు కానీ నేను సర్వేంద్రియానామ్ దంతం ప్రధానం అంటానని అన్నారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఆహారం తీసుకోవడం దగ్గర నుండి దానిని నమిలి మింగడంలో దంతాలు ప్రధానమైన పాత్ర పోషిస్తాయని, అలాగే మనిషి ముఖానికి చిరునవ్వుకు చక్కటి దంత రక్షణ అవసరమని అన్నారు. రెండు పూటలా ఉదయం రాత్రి పండ్లు తోముకుంటే రోగాలు దరి చేరవని, చిగుళ్ళ నుండి రక్తం కారితే అశ్రద్ధ చేయొద్దు అని, నోటి ద్వారా జీర్ణశ్రయంలోకి వెళ్లి నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం వుంది అన్నారు. అందువలన నోటిని జాగ్రత్తగా చూసుకోవాలి అని డాక్టర్ అడ్డాల పేర్కొన్నారు.

# డిసిసి బ్యాంకును లాభాల్లోకి తీసుకురావాలి

– మంత్రి మనోహర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) వల్ల ఎంతోమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రస్తుతం అది నష్టాల బాటలో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేలా కృషి చేయాలని బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు)కి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శనివారం మనోహర్ బ్యాంకును సందర్శించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ బ్యాంకు చాలా నష్టాల్లో ఉందని దానిని లాభాల్లో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని మనోహర్ సూచించారు. సహకార రంగంలో ఎంతో అనుభవం ఉన్న బాబుకు అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టామని చెప్పారు. బ్యాంకుకు లాభాల్లోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని బాబుకు సూచించారు. బ్యాంక్ అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయి సహకారం అందించి లాభాల బాటలో పట్టించేలా కృషి చేస్తానని చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ బ్యాంకును లాభాల బాటలో తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు వేగుళ్ల లీలా కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, వరుపుల తమ్మయ్య బాబు, సంగిశెట్టి అశోక్, తలాటం సత్య, మర్రెడ్డి శ్రీనివాస్, చల్లా లక్ష్మీ, బ్యాంక్ డిజిఎం ఎం.శ్రీధర్ చౌదరి, బ్యాంకు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ఉచ్చిలిలో ఉచిత వైద్య శిబిరం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉచ్చిలి గ్రామంలో వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు వేజ్ సంస్థ ఫౌండర్ పోతుమూడి శేషరత్నం వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు సహకారంతో నిర్వహించారు.ఈవైద్య శిబిరంలో రాజమండ్రికి చెందిన మదర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, శ్రీరామ దంత వైద్యశాల వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, కీళ్ళ నొప్పులు, ఎముకలు పరీక్షలు, కంటికి పరీక్షలు, దంత పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు లేడీ డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. 10 మందికి కళ్ళ ఆపరేషన్‌కి సిద్ధపడగా 20 మందికి కళ్ళ జోడ్లను ఇవ్వడం జరిగింది. ఈక్యాంపులో డా.పావని, డా.గురుకుమార్, డా.పవన్, వై.రాంబాబు, ఆకాశపు మోహనరావు ఉన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి శనివారం రాజమండ్రికి చెందిన సుంకవల్లి వినీత్, వారి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరింటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. రాబోయే జనరేషన్ జీఎస్టి సంస్కరణలు సామాన్యులకు, రైతులకు, విద్యార్థులకు, ఎం.ఎస్.ఎం లకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా జీఎస్టీ సంస్కరణ తీసుకువచ్చిన నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు చింతూరు బిజెపి నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ఎస్.కె.యం.జానీ, జనసేన చింతూరు మండల అధ్యక్షులు రాజు, ఎస్టీ సెల్ మోర్చా కార్యదర్శి సుప్రజ, మహిళ బిజెపి నాయకులు బుక్కిలి కన్నమ్మ, సోడిపిచ్చమ్మ, మినప సీతమ్మ. కూటమి నాయకులు కోస ప్రసాద్‌రావు, సోడె మధు, బిజెపి నాయకులు శివాజీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకై పోరాడుదాం

– ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి




కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారుతున్నా మహిళలకు ఎటువంటి రక్షణ లేకుండా పోతుందని రోజు రోజుకి దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని ఐదవ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి ఆవేదన వ్యక్తం చేశారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కాకినాడ జిల్లా 11వ మహా సభలు స్థానిక యుటిఎఫ్ హొమ్ లో జరిగాయి. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ ఐద్వా జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు వి.కుమారి జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాసభ ప్రారంభంలో ఐద్వా నాయకులు అమరులు మానికొండ సూర్యవతి, కుడిపూడి రాఘవమ్మ, వాసంశెట్టి మాతాజీ చిత్రపటాలకు రొంగల సుబ్బలక్ష్మి, ఎస్ కళావతి, వి.కుమారి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ కళావతి, డి.నాగ వెంకట లక్ష్మి అధ్యక్షవర్గం వహించగా జిల్లా కార్యదర్శి కే.వరలక్ష్మి నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ చర్చల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పటిష్ట చట్టాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ మహిళలపై దాడులు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. చిన్నారుల రక్షణ కోసం చట్టాలు రూపొందిస్తున్నప్పటికీ వారిపై నేటికీ అనేక అఘాయిత్యాలు కొనసాగుతున్నాయన్నారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు ఆగడం లేదని అన్నారు. నేరాలు పెరిగిపోతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మహిళలపై హింసను ప్రభుత్వ యంత్రాంగం అరికట్టలేకపోతుందని ఆరోపించారు. మహిళలపై గృహహింస కేసులు, వరకట్న వేధింపులు కేసులు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. అనంతరం అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర పరిస్థితుల కోసం వివరించారు.మహిళా రక్షణకై మహిళా సంఘాల పోరాటాలు పెరగాలన్నారు.ఆధునిక కాలంలో కూడా,స్త్రీ,పురుషుల మధ్య వ్యత్యాసం కొనసాగుతుందని, సమానత్వానికై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 13 నుండి 15 వరకు రాష్ట్ర ఐద్వా మహాసభలు అనంతపురం జిల్లాలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభలో మహిళలపై హింస అరికట్టాలని, మద్యం నియంత్రణ చేయాలని, డ్వాక్రా మహిళల సమస్యపై, శ్రామిక మహిళల సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు.అనంతరం జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఐద్వా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా జి.భూలక్ష్మి, కే.వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక కోఆప్షన్‌తో, ఐదు మంది ఆఫీస్ బేరర్స్, మరో పదిమంది జిల్లా కమిటీ సభ్యులు మొత్తంగా 15 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటలక్ష్మి, కే.మణి, జీ.సునీత, జి.దుర్గాదేవి, లక్ష్మి, లోవ, విమల, పద్మావతి, గౌరీ తదితరులు నాయకత్వం వహించగా, వందమంది ప్రతినిధులు హాజరయ్యారు.

# రావులపాలెం సిఆర్ కప్పల వరప్రసాద్ మృతి



రావులపాలెం, మేజర్ న్యూస్ : గొప్ప సేవా పరుడు, ప్రార్ధన పరుడు, గొప్ప క్రైస్తవ ప్రసంగికుడు రావులపాలెం లుథరన్ చర్చి రెక్టర్ సి.ఆర్. కప్పల వరప్రసాద్ (72) శనివారం అనారోగ్యంతో రావులపాలెం స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఇటీవల కొద్దీ నెలల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఈయనను రాయవెల్లూరులో చికిత్స చేయించి అనంతరం రావులపాలెంలో తన గృహంలో విశ్రాంతి తీసుకొనుచుండగా శనివారం మరల అస్వస్థత గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచారు. దీంతో యావత్ క్రైస్తవ సమాజం పెద్ద దిక్కును కోల్పోయమని వాపోతున్నరు. ఆదివారం ప్రజలు సందర్శనార్ధం లిటిల్ ఫ్లాక్ లూథెర్న్ చర్చి ఆవరణలో ఉంచుతారు. సోమవారం సమాధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈయన మృతి పట్ల ఎమ్మెల్యే బండారు సత్యానందరవు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, విక్టరీ వెంకట రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు





ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం, లొల్ల గ్రామంలో కొత్త కాలనీకి చెందిన కుంపట్ల. సత్యనారాయణ (65) అను ఆసామి జొన్నాడ బ్రిడ్జ్ 15వ పిల్లర్ వద్ద నుండి చనిపోవాలని గోదావరిలోకి దూకుతుండగా అటుగా రాజమండ్రి వైపు వెళ్తున్న 2023 బ్యాచ్‌కి చెందిన ప్రొబేషనరీ ఉమెన్ డిఎస్పి ప్రదీప్తి చూసి వెంటనే ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.నరేష్‌కి ఫోన్ చేయగా అంతట ఎస్ఐ అక్కడే దగ్గర్లో విధులు నిర్వహిస్తున్న స్టేషన్ కానిస్టేబుల్ అయిన పలివెల రాజు, జొన్నాడ హైవే మొబైల్ హొంగార్డ్ అయిన సాయితో దగ్గర్లో చేపలు వేటాడుతున్న జాలర్లు జొన్నాడకు చెందిన జక్కాల సూరిబాబు బూరి, కోమల దుర్గ ప్రసాద్ సహాయంతో పడవపై వెళ్లి గోదావరిలో కొట్టుకుపోతున్న సదరు కొంపట్ల సత్యనారాయణ కాపాడి ప్రథమ చికిత్స నిమిత్తం ఆలమూరు గవర్నమెంట్ ఆసుపత్రికు ప్రొబెసనరీ డీఎస్పీ ప్రదీప్తి దగ్గర ఉండి ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. అక్కడనుండి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేసినారు.

ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు డాక్టర్ తెలియజేసినారు. ఇంత త్వరగా స్పందించి ఒక మనిషి ప్రాణాలు కాపడినందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, డిఎస్పీ మురళీమోహన్, సీఐ విద్యాసాగర్, ప్రొబేసనరి డీఎస్పీ ప్రదీప్తి, ఆలమూరు ఎస్ఐ నరేష్, రాజు, సాయి, జాలర్లు అయిన సూరిబాబు, దుర్గాప్రసాద్‌లను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# ఉచిత దంత వైద్య శిబిరం



కాకినాడ, మేజర్ న్యూస్ : రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రపంచ ఉచిత దంత వైద్య దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ ఐడిఏ శాఖ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారా యణ మాట్లాడుతూ సమాజానికి దంత వైద్యులు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రతి ఏట సెప్టెంబర్ 13న ప్రపంచ ఉచిత దంత వైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నా మన్నారు. సమాజ సేవలో దంత వైద్యులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఆరోగ్యకరమైన దంతాల కోసం ఉదయం, రాత్రి పడుకునే ముందు దంతాలను శుభ్రపరచాలన్నారు. ఏది తిన్నా, తాగినా నీటితో నోటిని పుక్కిలించాలన్నారు. మూడు నెలలకోసారి టూత్ బ్రష్ మార్చాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ 1,01,116లు విరాళం



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి పెదగంట్యాడ విశాఖపట్నం వాస్తవ్యులు మద్ది శ్రీనివాసరావు రూ1,01,116లు విరాళంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం నవంబర్ 18వ తారీఖున మద్ది శ్రీనివాసరావు, ఎస్.వి.రోహిణి మరియుమద్ది దీపక్ రెడ్డి, వర్షిత రెడ్డి పేరు మీదుగా అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

## జిఎస్టి తగ్గింపుపై తెదేపా వాణిజ్య సెల్ హర్షం




రావులపాలెం, మేజర్ న్యూస్ : జీఎస్టీ స్లాబుల కుదింపు పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాన్యులకు ఎంతగానో మేలు చేస్తుందని తెలుగుదేశం కొత్తపేట నియోజకవర్గ వాణిజ్య సెల్ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో తెదేపా వాణిజ్య సెల్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో త్వరలో అమల్లోకి రాబోతున్న జీఎస్టీ స్లాబులు కుదింపు తదితర అంశాలపై చర్చించారు. స్లాబులకు కుదింపు వల్ల చిన్న చిన్న వ్యాపారులతో సహా వినియోగదారులకు ఎంతగానో మేలు జరగనుందని హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సత్యదేవ దర్శించుకున్న రాజమండ్రి జాయింట్ కలెక్టర్ కె.రాములు



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.రాములు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారి సన్నిధి చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

# శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా కొత్త కలెక్టర్‌గా కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఏపీ ట్రాన్స్ కోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ , రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో తూర్పు గోదావరి జిల్లా అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ కీర్తి పేర్కొన్నారు. రానున్న 2027 గోదావరి మహా పుష్కరాలు నేపథ్యంలో ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తో మౌలిక వసతులు కల్పన, సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ పేర్కొన్నారు. జిల్లాను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించడంలో అందరి అధికారుల సహకారంతో పనిచేయడం జరుగుతుందని, జిల్లాను అగ్రగామిగా నిలపడంలో అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ చేరుకున్న కలెక్టర్ కీర్తి చేగురికి జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి కలెక్టరేట్ ఏవో ఆలీ లు స్వాగతం పలికారు. పదవి బాధ్యతలు స్వీకరించడం ఆర్ డి ఓ రాణి సుస్మిత , ఆర్ కృష్ణ నాయక్, డి ఐ పి ఆర్ ఓ కే లక్ష్మీ నారాయణ, ఇంచార్జి సహాయ సంచాలకులు, డివిజనల్ పీఆర్వో ఎమ్. లక్ష్మణ చార్యులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఇతర సెక్షన్ సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగింది.

**-కలెక్టర్‌గా కీర్తి చేకూరి నేపథ్యం .....**

విశాఖపట్నం స్వస్థలమైన కీర్తి చేకూరి ఐఐటి మద్రాస్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. యూపీఎస్సీ పరీక్షల్లో మూడు సార్లు ఉత్తీర్ణత సాధించి, 2016లో 14వ ర్యాంక్‌తో ఐఏఎస్‌గా నియమితులయ్యారు. వృత్తిపరమైన క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథం కలిగిన అధికారిణిగా పేరు సంపాదించారు. గతంలో చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా, మదనపల్లెలో సబ్ కలెక్టర్‌గా, ఉమ్మడి తూర్పు గోదావరిలో జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- పశువైద్యాధికారి శ్రీనివాస్**



గండేపల్లి, మేజర్ న్యూస్ : జాతీయ పశియాది నియంత్రణ పథకం ద్వారా ఈనెల 15వ తేదీ నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు పశువులకు ప్రభుత్వం ద్వారా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా పాడి రైతులు పశు వులకు వేయించాలని గండేపల్లి మండలం వైద్యాధికారి శ్రీనివాస్ రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ టీకాలు వేయడం జరుగుతుం దని మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న పశువులకు నిర్ణయించిన తేదీల ప్రకారం పశు వైద్యాధికారులు ఆయా గ్రామాలకు విచ్చేసి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కావున పాడి రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా తమ పశు వులకు టీకాలు వేయించు కోవాల్సిందిగా కోరారు.

# 45 మంది పేకాటరాయులకు 13,500 జరిమానా



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి, జగ్గంపేట పోలీస్ స్టేషన్లో వివిధ చోట్ల పేకాటలకు పాల్పడిన 45 మంది పేకాట రాయుళ్ళకు 13, 500 రూపాయలు కోర్టులో జరిమానా విధించినట్లు సిఐ వై ఆర్ కే శ్రీనివాస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గౌరవ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ముందు ప్రొడ్యూస్ ప్రొడ్యూస్ చేయగా ఒక్కొక్కరికి 300 రూపాయలు చొప్పునఫైన్ మొత్తం 13,500/- రూపాయలు జరిమానా విధించడం జరిగినది ఆయన అన్నారు. ఎవరైనా జగ్గంపేట సర్కిల్ పరిధిలో జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 256 కేసులు రాజీ




పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురంలో అన్ని కోర్టులలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈలోక్ అదాలత్‌కు మొత్తం 3 బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు 7వ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి తెలిపారు. మొదటి బెంచ్‌కు జి.చంద్రమౌళీశ్వరి (7వ అదనపు జిల్లా జడ్జి), ఎస్.మురళీ శ్రీనివాస్ అడ్వకేట్ మెంబర్లుగా, రెండవ బెంచ్‌కు డా. కె.దీప దైవకృప (సీనియర్ సివిల్ జడ్జి), బి.వి.పద్మావతి అడ్వకేట్ మెంబర్లుగా, 3వ బెంచ్‌కు ఎల్.దేవి రత్నకుమారి (ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి), పి.చిన చంటి అడ్వకేట్ మెంబర్లుగా వ్యవహరించారు. ఈ నేషనల్ లోక్ అదాలత్‌కు వచ్చి కక్షిదారులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో త్రాగునీరు, ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 256 కేసులు రాజీ చేసినట్లు కోర్ట్ వర్గాలు ప్రకటించాయి.

# 2025 జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్‌లో మూడో స్థానం

**- రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం కాంస్య పతకం**

**- ఎస్.రాహుల్**




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అప్పాల్ ఇటీవల నిర్వహించిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025లో జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్ పోటీలో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి కాంస్య పతకం సాధించిందని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ స్వీకరించామన్నారు. జైళ్లలో పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావ రణం కల్పించడంలో కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం సాధించిన ఈ విజయాన్ని సిబ్బంది సమష్టి కృషిని రాష్ట్ర జైళ్ల శాఖ ఉన్నతాధికారులు అభినందించారని తెలిపారు. ఈ పురస్కారంతో రాష్ట్ర జైళ్ల శాఖకు గౌరవం చేకూరిందని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ తెలియ చేశారు.

# ఫలబద్ధంగా జాతీయ లోక్ అదాలత్




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కేసులు రాజీ పడ్డ వారికి కాంపెన్సేషన్ కొరకు ఎక్కువ కాలం వేచి ఉండనవసరం లేదని, ఇన్సూరెన్స్ కంపెనీ లబ్ధిదారుడు తన బ్యాంక్ అకౌంట్ తెలియజేసిన ఎడల నెల రోజులలోపే నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే జమ చేస్తారని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. మాధురి తెలిపారు. శనివారం జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎమ్. మాధురి మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వలన ఇరువర్గాల సమస్య రాజీతో కూడిన పరిష్కారం అవుతుందని ఆమె అన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో తూర్పుగోదావరి జిల్లా ముందంజలో ఉందని, ఇందుకు సంబంధించిన భాగస్వామ్యం అయిన వారికి అభినందన తెలియ చేస్తూ, సంతోషం వ్యక్తం చేశారు. రాజీమార్గం ద్వారా ఇరువర్గాలకు మేలు జరుగుతుందని, సుదీర్ఘంగా వాదించడం వలన పిల్లలపై పడే ప్రభావం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా కోల్పోయిన నష్టాన్ని కొంతైనా భర్తీ చేసుకుని మనశాంతిగా జీవించవచ్చని కూడా ఆమె తెలిపారు. శనివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌లలో సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ అదనపు జిల్లా జడ్జ్ ఎస్. ఉమా సునంద, ఫ్యామిలీ కోర్టు జడ్జ్ ఎల్. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కే. జానీభాష, ఒకటవ అదనపు సీనియర్ జడ్జ్ బి. పద్మ, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి. రాఘవేంద్ర, ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ రెడ్డి, ఏడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. బాబు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి పి. రమేష్ పాల్గొన్నారు.

# తెదేపా నాయకుడు హరిదాసు చిన్నను పరామర్శించిన శేషారావు



పెరవలి,మేజర్‌న్యూస్: కానూరు అగ్రహారం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి హరిదాసు చిన్న తల్లి హరిదాసు సీతమ్మ (70) ఇటీవల కాలంచేసిన విషయం తెలుసుకుని సెప్టెంబర్ 13వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో శేషారావు వెంట తెదేపా నాయకులు హనుమంతు సుబ్రహ్మణ్యం, దాసం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు అతికాల శ్రీను, నల్ల సురేంద్ర, సత్తిచిన్నకాపు, బీరా సామ్యేలు రాజు హరిదాసు కాశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్"




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శనివారం "జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్" అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ, ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ మరియు ఫార్మర్ వైస్ ఛాన్సర్, జె.ఎన్.టి.యు.కె., కాకినాడ వారు విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భ ముగా ముఖ్య అతిథి ప్రొ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ మాట్లాడుతూ, ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఆశయాలు మరియు లక్ష్యాలను ఏర్పరచుకోవాలో వివరిస్తూ, చదువుపై ప్రేరణ కలుగజేసే కొన్ని రచనలను, సూక్తులను వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులు విద్యతో పాటు అలవాటు చేసుకోవలసిన గుణాలను వివరిస్తూ నేటి నా స్వభావము, నా లక్షణమే రేపటి నా వారసత్వపు అలవాటు అని, తెలివితేటలు అంటే జ్ఞానాన్ని ఆచరణలో అన్వయించగల సామర్థ్యం అని, జ్ఞానం అంటే సమాచారం కాదు ఇది ఒక పరివర్తన అని పేర్కొన్నారు.

అంతేకాక ఆయన రచించిన గేట్వే టూ జాబ్, బికమ్ జీనియస్ మరియు లీడర్షిప్ త్రో లాగ్వేంజ్ అనే పుస్తకాలలోని కొన్ని ఆసక్తికరమైన విషయాలను వివరించి విద్యార్థులలో విద్యపై ఆశక్తిని దృఢ సంకల్పాన్ని పెంపొందింపచేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా?కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - డిడిఓ శ్యామల



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, వాలుతిమ్మాపురం గ్రామంలో పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.శ్యామల గ్రామంలో జరుగుతున్న పారిశుద్య పనులను ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా శానిటేషన్, ఐవిఆర్ కాల్స్, అవగాహనపై గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజలందరు పరిశుభ్రత పాటించాలని,పారిశుద్యంపై నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయ సేకరణ ప్రతీ నెలజరపడం జరుగుతుందని, ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినపుడు ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను తెలియజేయాలని, తడిచెత్త, పొడిచెత్తను వేరే చేసి పారిశుద్య సిబ్బందికి అందజేయాలని ఆమె సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్ను బకాయిల వివరాలను పంచాయతీ కార్యదర్శి వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ నెలాఖరులోగా ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. గ్రామాన్ని జిల్లాలోనే స్వచ్ఛ గ్రామ పంచాయతీగా నామినేట్ చేసే విధంగా తీర్చిదిద్దాలని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.శ్యామల పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ సైనం సాల్మన్‌రాజు, సచివాలయ సిబ్బంది, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

# ఏపీ ఐఐసి డైరెక్టర్‌గా గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ఇండ స్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా గొల్లపూడి పెద్దిరాజు ను నియ మిస్తూ శనివారం రాత్రి అధికారిక ఉత్త ర్వులు వెలు వడ్డాయి. ర ం ప చో డ వ ర ం నియోజకవర్గం నుండి పెద్దిరాజుకు ఈ అవకాశం దక్కింది. పెద్దిరాజు మండల టిడిపి అధ్యక్షు లుగా గత 6 ఏళ్ల నుండి మండల ప్రజలకు సేవలు అందిస్తు న్నాడు. మరో పక్క లబ్బర్తి ఎంపిటిసి గా ఆయా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించడం జరుగుతుంది. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలు భరించి పార్టీని బలోపేతం చేయడంలో శక్తి వంచన లేకుండా పని చేయడం జరిగింది. పెద్దిరాజుకు ఈ పదవి వరించడంతో గిరిజన ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఏర్పాటుకు కృషి చేసి ఈ ప్రాంత యువతకు మరింత ఉపయోగపడుతుందని ఈ ప్రాంత వాసులు ఆశాభా వం వ్యక్తం చేస్తున్నారు.

టిడిపి సీనియర్ నాయకులు దంత‌లూరి శివరామచంద్ర రాజు, గణజాల తాతా రావు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, లోతా లక్ష్మణరావు, జెట్టి మధు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఏజెంట్లు పెద్దిరాజుకు హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ్ భాస్కర్, నియోజకవర్గతెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్‌లకు పెద్దిరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీమార్గంతో లోక్ అదాలత్ ద్వారా అంతిమ తీర్పు

## - 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాజీమార్గంతో లోక్ అదాలత్ ద్వారా అంతిమ తీర్పు పొందవచ్చని 12 అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా పిఠాపురం స్థానిక కోర్టు హాల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి మాట్లాడుతూ... కక్ష దారులు ఒకరికొకరు అవగాహన చేసుకుని రాజీమార్గం ద్వారా అంతిమ తీర్పు ఈ లోకదాలత్ ద్వారా పొందవచ్చని, కోర్టులో పెండింగ్లో ఉన్న దీర్ఘకాలిక కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా కాలం, డబ్బు, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం జరిగిన లోక్ అదాలత్ నందు 122 కేసులు పరిష్కారం ద్వారా కోటి 38 లక్షల 66 వేల రూపాయల ఆర్థిక లావాదేవీలు పరిష్కారం అయ్యాయన్నారు. వాటిలో ఎంబిఓపి 12, సివిల్ 23, క్రిమినల్ 25, ఎంఐ యాక్ట్ 3, ఎక్సైజ్ 5, ఎస్‌టిసి 1బ్యాంక్ పిఎల్‌సి1, అడ్మిన్స్ 52 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు, జూనియర్ అదనపు సివిల్ జడ్జి ఎం విజయరామేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగా రాజారావు, జిల్లా కోర్టుల ఏపీపి బత్తిన లక్ష్మణ దొర, న్యాయవాదులు ఎస్ ఎం అలీ, ఐఏ పాష, ఎం. సత్యవాణి, డి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ ఐ.టి. విభాగంలో ముగిసిన వర్క్ షాప్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో, డేటా వాలీ సహకారంతో, గూగుల్ ఫ్లట్టర్‌పై ఐదురోజుల వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌లో మూడవ సంవత్సరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతికలపై అవగాహన పొందారు. ప్రాజెక్ట్ ఆలోచనల రూపకల్పన,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అనువర్తనాల అభివృద్ధి పద్ధతులు వారికి వివరించబడ్డాయి.వర్క్‌షాప్ చివరి రోజున నిర్వహించిన హ్యాకథాన్లో విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ప్రాజెక్టులు రూపొందించారు. ఈ సందర్భంగా నిపుణులు విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందించారు.ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, విభాగాధిపతి మరియు అధ్యాపకులు ఈకార్యక్రమాన్ని విజయవంతంచేసిన మూడవ సంవత్సరం విద్యార్థులను అభినందించారు. ఈతరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తు వృత్తి అవకాశాలు మరింత మెరుగు పరుస్తాయి అని విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో.ఎం.బి.శ్రీనివాస్ ప్రో.వైస్ ఛాన్సలర్లు డా.ఏ.రమేష్,డా.ఎస్.రమాశ్రీ తదితరులు అభిప్రాయపడ్డారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

## - వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది. ఈసందర్బంగా కార్యనిర్యాణాధికా వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనంటికెట్ల ద్వారా రూ.1,86, 020/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.77, 347/-లు, కేశఖండన ద్వారా రూ.8,600/-, తులా భారం ద్వారా రూ.450/- లడ్డూ ప్రసాదాలద్వారా రూ.21,405/- మొత్తం రూ.2,93,822/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్రావుకు శుభాకాంక్షలు, సత్కరించిన మల్లేపల్లి కూటమి నాయకులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన పోతుల మోహన్ రావుని గండేపల్లి మండలం సింగరంపాలెంలో గల ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లేపల్లి కూటమి నాయకులు. వారు మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పార్టీని విజయ పదంలో నడిపించిన మోహన్ రావు సేవలను గుర్తించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించారని కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా అందిస్తూ కష్టపడ్డ నాయకులను , కార్యకర్తలను గుర్తిస్తూ సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో చింతపల్లి బద్రరావు, బిట్ర జీవరత్నం, రామకుర్తి నరసింహం, కాపగంటి వీరఘవరావు (బాబు), తలారి శివ, ఉండమట్ల శ్రీను, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ప్రపంచ “ప్రథమ చికిత్స” దినోత్సవం

**– డాక్టర్ అడ్డాలచే సిపిఆర్‌పై అవగాహన మరియు శిక్షణా తరగతుల నిర్వహణ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) ఎన్‌ఎస్‌ఎస్, కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థులకు సిపిఅర్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ “కార్డియోపల్మోనరీ రిససిటేషన్ అనేది ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స అని,ఉదాహరణకు ఒక వ్యక్తికి గుండెపోటు వచ్చినప్పుడు లేదా దాదాపు మునిగిపోయే ప్రమాదం ఉన్నప్పుడు, సి పి ఆర్ ఒక ప్రాణాన్ని కాపాడడంలో సహాయపడుతుందని తెలిపారు. నిమిషానికి 100 నుండి 120 సార్లు ఛాతీ మధ్యలో గట్టిగా మరియు వేగంగా నొక్కుతూ వైద్య సహాయం వచ్చే వరకు చేయాలని, వ్యక్తిని వీపుపై దృఢమైన ఉపరితలంపై పడుకోబెట్టి, అరచేతిని వ్యక్తి ఛాతీమధ్యలో, చనుమొనల మధ్య ఉంచి మరో చేతిని మీ మొదటి చేతి పైన ఉంచి, మోచేతులను నిటారుగా ఉంచి మీ భుజాలను మీ చేతుల పైన ఉంచుకుని ఛాతీపై కనీసం 2 అంగుళాలు (5 సెంటీమీటర్లు) నేరుగా క్రిందికి నెట్టాలని, కంప్రెషన్లు చేసేటప్పుడు మీ చేతులను మాత్రమే కాకుండా మీ మొత్తం శరీర బరువును ఉపయోగించాలని ఛాతీ మధ్యలో గట్టిగా మరియు వేగంగా నెట్టుతూ, నిమిషానికి 100 నుండి 120 కంప్రెషన్లు చేయాలని అన్నారు. ప్రతి పుష్ తర్వాత ఛాతీ తిరిగి స్ప్రింగ్ అవ్వనివ్వాలని, నోటి నుండి నోటికి గాలి పీల్చుకోవడానికి ముక్కు రంధ్రాలను గట్టిగా మూసి, ఆ వ్యక్తి నోటిని మీ నోటితో కప్పి, సీల్ చేయాలని రెండు రెస్క్యూ శ్వాసలు ఇవ్వాలని, మొదటి రెస్క్యూ శ్వాసను ఒక సెకను పాటు మరియు ఛాతీ పైకి లేస్తుందో లేదో చూడాలని ఛాతీ పైకి లేస్తే, రెండవ శ్వాస తీసుకోవాలని, ఛాతీ పైకి లేవకపోతే, ఈ ప్రక్రియను పునరావృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐడిఏ వైద్య బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ సభ్యులు డాక్టర్ శ్రీ వల్లి , డాక్టర్ యేరుష, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆనంద్ రాజేశ్వరీ బైహర్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంకి ఆనంద్ రాజేశ్వరి బైహార్ ఐఆర్ఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా చెందిన అధికారి కుటుంబ సమేతంగా సన్నిధికి విచ్చేశారు. ముందుగా దేవస్థాన అధికారులు తన స్వార్థం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, పిఆర్ఓ దామోర కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కొత్తపేట వాస్తవ్యులు పిల్ల అమర్నాథ్, అపర్ణ రూ. 1,00,116లు విరాళంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తారీఖున వెంకట రవికాంత్ మరియు లక్ష్మి పల్లవి పేరు మీదుగా అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానంఅధికారులు అభినందించారు.

## జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు జ్యోతుల నవీన్‌కు ఘన సత్కారం





**– ప్రభుత్వం ద్వారా పి ఫోర్, ఆదరణ పథకంలో స్వయం ఉపాధికి అవకాశం కల్పిస్తా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాంప్లెక్స్ 24మంది చిరు వ్యాపారస్తులందరూ కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కింతాడ రాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారస్తులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది 24 కుటుంబాలు తద్వారా లబ్ధి పొందడం జీవితాంతం వారికి రుణపడి ఉంటామని అన్నారు.జ్యోతుల నవీన్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులందరూ అనేక సంవత్సరాలుగా షాపులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ఎమ్మెల్యే సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ 24 మంది ఒక్కొక్కరిగా పరిచయం చేసుకుని వారు చేస్తున్న వ్యాపారాలను అడిగి తెలుసుకున్నారు. మీ షాపుల నిర్మాణం కోసం జ్యోతుల నవీన్ పూర్తి బాధ్యత తీసుకుని మీ అందరికీ న్యాయం చేశాడని ఈ కాంప్లెక్స్ లో ఉన్న అందరికీ ప్రభుత్వం ద్వారా పి4 ఆదరణ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, సత్తి సదాశివరెడ్డి, గెద్దాడ సత్యవేణి, పీల మహేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15 సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

**– 1100 కాల్ సెంటర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక”**

**– “9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విస్తృత స్థాయిలో పౌర సేవలు”**

**– ప్రజలు తమ అర్జీలను డివిజన్, మండల కేంద్రం పీజీఆర్ఎస్‌లో అందజేయాలి**

**– జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) సెప్టెంబర్ 15 సోమవారం యధాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.ప్రజలు తమ అర్జీలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా meekosam.ap.gov.in తెలియ జేయలని కోరారు. గతంలో అందచేసిన అర్జిల పరిష్కార స్థాయి తెలుసుకునేందుకు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నెంబర్ కు ఫోన్ చేసి పరిష్కార స్థాయి తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో అమరావతి లో ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సెప్టెంబర్ 15 న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో జిల్లా రెవెన్యూ అధికారి , ఇతర జిల్లా అధికారులు అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలియ చేశారు. అదే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు హాజరై అర్జీలను స్వీకరిస్తారన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి కాకుండ డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యాలయాల్లోనే అర్జీలు అందచేసి తగిన పరిష్కారం పొందాలన్నారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ద్వారా పౌర సేవలు పొందవచ్చుని, ఈ నంబర్‌ను తమ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 15న మండల పరిషత్ సమావేశం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 15వ తేది సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించబడునని ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొననున్నారని, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

## కానూరులో ఎలుకల మందు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 13వ తేదీ శనివారం పెరవలి మండలం కానూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద 50 కేజిల నూకలలో 1 కేజీ బ్రోమడయోలిన్ మందు, 1 కేజీ నూనె కలిపి రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బావన మధుపూర్ణచందు , తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, 5వ వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు మరియు రైతులు పాల్గోనడం జరిగింది.